క్లుప్తంగా

నేడు మంత్రి రోజా పర్యటన

నగరి: నియోజకవర్గంలో శనివారం నిర్వహిం చే పలు కార్యక్రమాల్లో మంత్రి ఆర్కేరోజా పాల్గొననున్నారు. ఉదయం 10:30 గంటలకు నింద్ర మండలం 9వ మైల్‌మిట్ట కండ్రిగలో నిర్వహించే మినీ గ్రైనేట్ కంపెనీ ప్రారంభోత్స వంలో పాల్గొంటారు. అనంతరం ఆత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే నిధులు రూ.17.50 లక్ష లతో నిర్మించిన స్లాబ్ కల్వర్టు, సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు నగరి మున్సిపాలిటీ వెస్ట్ సచివాలయం పరిధి 25, 26వ వార్డుల్లోని చిదంబరనగర్, ఆదం కాలనీ, రాజేశ్వరి థియే టర్ వెనుక వైపుగల వీధుల్లో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు.

మురుగు కాలువల పూడికతీత



పూడికతీత పనులు చేస్తున్న కూలీలు

నింద్ర: మండల కేంద్రంలో శుక్రవారం మురుగు కాలువల పూడికతీత పనులు చేప ట్టారు. కాలువలు మట్టితో నిండి మురుగు నిల్వ చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడే వారు. స్పందించిన సర్పంచ్ వసంతబాబురెడ్డి కాలువల మరమ్మతు చేయించడంతో గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు.

నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న టీటీడీ అధికారులు

శ్రీరంగరాజపురం: మండలంలోని టీటీడీ సహ కారంతో పెద్దతయ్యూరు, మెదవాడ, పాపిరెడ్డి గ్రామాల్లో ఆలయ నిర్మాణ పనులను టీటీడీ డీఈ సర్వేశ్వరయ్య, ఏఈ వెంకటేష్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ.. ఆలయం లేని గ్రామలను గుర్తించి టీటీడీ రూ.10 లక్షలు మంజూరు చేస్తోందని తెలి పారు. అలాగే ఆలయానికి కావాల్సిన సౌకర్యా లను కల్పిస్తోందని చెప్పారు.

చెల్లియమ్మకు పాలాభిషేకం

నింద్ర: పౌర్ణమిని పురస్కరించుకుని నింద్ర గ్రామ దేవత చెల్లియమ్మకు శుక్రవారం పాలా భిషేకం చేశారు. సాయంత్రం స్థానిక వినాయక స్వామి ఆలయం నుంచి మహిళలు పాల కలశాలను తీసుకెళ్లి అమ్మవారికి అభిషేకిం చారు. అమ్మవారికి అలంకరణ, పూజలు చేశారు.

పరామర్శ



వీరాస్వామిని సన్మానిస్తున్న అన్నా రామచంద్రయాదవ్

కార్వేటినగరం: మండలంలోని సీడీకండ్రిగ వైఎ స్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పం చ్ వీరాస్వామి మందడిని జాతీయ యాదవ సంఘం అధ్యక్షుడు అన్నా రామచంద్ర యాదవ్ శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ.. యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. యాదవులు రాజకీయం గా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలు పునిచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సభ్యుడు సుబ్రమణ్యం యాదవ్, ఆనందమం దడి, సుబ్రమణ్యం యాదవ్, శ్రీనివాసులు యాదవ్ ఉన్నారు.

వంట గ్యాస్ ధర తగ్గించాలని 8న ధర్నా

చిత్తూరు కార్పొరేషన్: రాజస్థాన్‌లో ఇచ్చినట్లు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తక్కువ ధరకు వంట గ్యాస్‌ను ఇవ్వాలని మహిళ సమైక్య జిల్లా అధ్య క్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్ర వారం చిత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కేంద్రం పట్టించుకో వడం లేదన్నారు. మోదీ పాలనలో ధరలు పెం చడమే పనిగా మారిందని విమర్శించారు. బడాబాబులకు ప్రభుత్వ ఆస్తులను విక్రయిం చడం, కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే బీజేపీగా పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. వంటగ్యాస్ ధరను తగ్గించాలని ఈనెల 8న కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కుమారి, రమా దేవి, రాజేశ్వరి, డీహెచ్‌పీఎస్ నాయకులకు రఘు, బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ విద్యావతి

తిరుపతి ఎడ్యుకేషన్: పద్మావతి మహిళా విశ్వవి ద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ విద్యావతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేట ర్‌గా విధులు నిర్వహించిన ప్రొఫెసర్ కాత్యాయని పదవీ కాలం ముగిసింది.

జగనన్నతో జనరంజక పాలన

- ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి
- పేదల ముఖాల్లో సంతోషమే సీఎం లక్ష్యం
- గడప గడపకు మన ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని.. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి అన్నారు. శుక్రవారం పాలసముద్రం గ్రామ సచివాలయం పరిధిలోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, సన్నగుంట, కమ్మపాల్యం, రాచపాల్యం, శ్రీబొమ్మరాజుపురం ఆదిఆంధ్రవాడ, రాజుల ఇండ్లు, కుమ్మర ఇండ్లు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పథకాల లబ్ధిని ప్రజలకు వివరిం చారు. సంక్షేమ బుక్‌లెట్‌ను అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు లకు జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. చంద్రబాబు పాలనలో పాడుబడిన ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ స్థాయికి చేరాయని చెప్పారు. ఒకప్పుడు తాగునీరు, మరుగుదొడ్లు కూడా లేని పాఠశాలల్లో నేడు మినరల్ వాటర్, అత్యాధునిక బాత్‌రూమ్‌లు అందుబాటులో వచ్చాయని వివరించారు. గతంలో ప్రభుత్వం ఆస్పత్రికి వెళ్లాలంటే ప్రజలు భయపడే వారని, ఇప్పుడు అత్యున్నత వసతులతో, అత్యాధు నిక పరికరాలతో కళకళలాడుతున్నాయని వెల్లడిం చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకా లతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఆయనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజలంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు.

ప్రారంభోత్సవాలు

నూతనంగా నిర్మించిన పాలసముద్రం గ్రామ సచి వాలయం, రైతు భరోసా కేంద్రాలను నారాయణ స్వామి ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థ, వలం టీర్ల ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అం దిస్తున్నామని తెలిపారు. ప్రజాసేవే పరిమావధిగా పనిచేస్తున్న జగనన్న అందరి గుండెల్లో నిలిచి పోయారని చెప్పారు. సంక్షేమ పాలన కొనసాగాలం టే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న ప్రజాదరణను ఓర్వ లేక టీడీపీ నేతలు పచ్చమీడియాను అడ్డుపెట్టుకుని



పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో నేతలు

అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తహసీల్దార్ బాబు, ఎంపీడీఓ శ్రీనివాసన్, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, హౌసింగ్ డీఈ వెంకటే శ్వర్లు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరాజు, పార్టీ మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, సిం గిల్ విండో అధ్యక్షురాలు గాలి జ్యోతి, ఆర్‌బీకే చైర్మన్ పోలయ్య, సర్పంచ్‌లు అయ్యప్ప, గాలిమహేష్ బాబు, భాస్కర్‌రెడ్డి, జీవిత, అనురేఖ, లిల్లీ, నరసిం హరాజు, మాజీ మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ, సుందరరాజు, రవి, షణ్ముగరెడ్డి, చంద్రశేఖర్ రాజు, నరసింహనాయుడు, చలపతి నాయుడు, వెంకటేసు నాయుడు, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ టీచర్ కుటుంబానికి మంత్రి పరామర్శ



నివాళులర్పిస్తున్న మంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: మండలంలోని మారేపల్లె గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ టీచర్ దామోదర రెడ్డి కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పరామర్శించారు. శుక్రవారం గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మంత్రి వెంట జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, ఎంపీ టీసీ తోకలమురళీరెడ్డి, వైఎస్సార్‌సీపీ మం డల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, రాష్ట్ర కార్య దర్శి బండి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రరెడ్డి, బీసీ సెల్‌రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుబ్రమణ్యం, నాయకులు పేట ధనంజయ రెడ్డి, ఆనంద రెడ్డి, మునికృష్ణారెడ్డి ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

పుత్తూరు రూరల్: రక్తదానం ప్రాణదానంతో సమా నమని యూనియన్ బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ సేవా సమితి (రాస్) వ్యవస్థాపకుడు డాక్టర్ గుత్తా మునిరత్నం ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వ హించారు. మునిరత్నం చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆసుప త్రుల్లో అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న వారికి పాణదానం చేసినట్లేనని అన్నారు. రాస్ పొదుపు సంఘాల సభ్యులు, విద్యార్థులు 106 మం ది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ కె.రవి, సిబ్బంది అన్బులగన్, మునితేజ, బాబునాయుడు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ద్రౌపదీ కల్యాణం



భక్తులకు అన్నదానం చేస్తున్న ఉభయదారులు

శ్రీరంగరాజపురం: మండలంలోని 49 కొత్తపల్లిమి ట్టలో వెలసిన శ్రీద్రౌపది ధర్మరాజులస్వామి ఆలయంలో శుక్రవారం ద్రౌపది కల్యాణోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. చిత్తూరు డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి అమ్మవారి అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్త నాగరాజు, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. అనం తరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్ర మానికి ఉభయదారులుగా శెంజి భానుమతి, దామోదరరెడ్డి వ్యావహరించారు. గ్రామ పెద్దలు సూరిరెడ్డి, దాము, భరత్‌రెడ్డి, సురేష్ రెడ్డి, యుగం ధర్, మణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం

వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లె కాలనీలో రూ. 20 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి సర్పంచ్ గోవిందయ్య శుక్రవారం భూమి పూజ చేశారు. 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల ట్యాంకును నిర్మించి తాగునీటి సమ స్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఇప్పటికే జల జీవన్ మిషన్ కింద కొత్తగా బోరు కూడా వేసినట్లు తెలిపారు. త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేసి తాగునీటి సరఫరా చేస్తామన్నారు.



నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ సమీపంలో రూ. 35 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడుతున్నారు. తుడా నిధులు మం జూరు చేయడంతో శుక్రవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బండి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి ప్రత్యేక చొరవతో పచ్చికాపల్లం, నల్లవెంగన పల్లె, బొమ్మయ్యపల్లె పంచాయతీల్లో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 1.5 కోట్లు మంజూరు అయినట్లు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఒక్కో పంచాయ తీకి రూ. 35 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.



పచ్చికాపల్లంలో భూమి పూజ చేస్తున్న అర్చకులు

బొమ్మయ్యపల్లె, నల్లవెంగనపల్లె పంచయాతీల్లో కూడా త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని తెలిపారు.

31 నుంచి మహాభారత యజ్ఞం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో ఈనెల 31 నుంచి మహా భారత ఉత్సవా లను నిర్వహించేం దుకు ఆలయ అభి వృద్ధి కమిటీ సన్నా హాలు చేస్తోంది. శుక్రవారం ఆల యంలో అమ్మవా రికి ప్రత్యేక పూజల అనంతరం నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భం గా ఆలయ ధర్మకర్త బండి ఉమాపతిరెడ్డి మాట్లా డుతూ.. ఈనెల 10న శ్రీకార కొడి ఉత్సవం జరుగు తుందన్నారు. అనంతరం 31న ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమై జూన్ 11న అగ్నిగుండ ప్రవేశంతో ముగుస్తామని తెలిపారు.

యూనిఫామ్ స్టాక్ పాయింట్ పరిశీలన

నగరి: ప్రభుత్వం విద్యాకానుకలో భాగంగా విద్యా ర్థులకు అందించే యూనిఫామ్స్‌ను సిద్ధం చేశారు. పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉంచిన స్టాక్ పాయింట్‌ను ఎంఈఓ శ్రీదేవి శుక్రవారం పరిశీలిం చారు. సీఆర్పీలు, పీటీఐల సహకారంతో యూని ఫామ్ నిల్వలను సరిచూసుకున్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అందివ్వడానికి యూనిఫామ్స్‌ను సరిచూసుకుని బయోమెట్రిక్ వేసి సిద్ధంగా ఉంచినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఎంపీపీఎస్ బీరకుప్పం, కృష్ణాపురంలో జరిగే నాడు-నేడు పనులను పర్యవేక్షించారు. ప్రధానోపా ధ్యాయులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు తగిన సూచనలు, సలహాలను అందించారు.



స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ

నాడు-నేడు పనులు వేగవంతం చేయండి

పుత్తూరు రూరల్: రెండో విడత నాడు-నేడు పను లను వేగవంతం చేసి జూన్ 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని పుత్తూరు డివిజన్ డీవైఈఓ రఘు రామయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం, కేబీఆర్ పురం గ్రామాల్లో జరుగుతున్న ప్రాథమిక, ఉన్నత పాఠశాల పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపం ఉండరాదని స్పష్టం చేశారు. మరు గుదొడ్లు, కాంపౌండ్ వాల్ పనులు సైతం జూన్ 1 నాటికి పూర్తి కావాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఎంఈఓ తిరుమలరాజు, హెచ్‌ఎం చంద్రశే ఖర్, ఇంజినీర్ అసిస్టెంట్ ఉన్నారు.



సూచనలు ఇస్తున్న డీవైఈఓ

కల్యాణం.. కమనీయం

వడమాలపేట: మండల కేంద్రంలోని చెంచులక్ష్మి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్ర వారం కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, ఆరాధన, విష్వక్సేన ఆరాధన, రక్షా బంధనం, గ్రహణం, అంకురార్పణం, అగ్నిప్ర తిష్ట, దేవతాహ్వానం కార్యక్రమాలు జరిగాయి. వేదపారాయణం, ఆరాధన, అభిషేకం, పూర్ణా హుతి, వసంతోత్సవం, చక్రస్నానం చేశారు. అనం తరం చెంచులక్ష్మి సమేత లక్ష్మి నరసింహస్వామి కల్యాణోత్సం మంగళవాయిద్యాల నడుమ వేడు కగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మంగమ్మ, గురునాథం, భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో చెంచులక్ష్మి అమ్మవారు

వరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఉత్సవమూర్తులకు పూజలు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అనుబం ధ శ్రీదేవి,భూదేవి సమేత వరదరాజ స్వామి ఆల యంలో చిత్ర పౌర్ణమి పూజలను ఘనంగా నిర్వ హించారు. సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని, శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి వారి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ఈఓ వెంకటేశు, ఆలయ అధికారులు శ్రీధర్ బాబు, కోదండపాణి, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

నియామకం



జనార్దన్

కార్వేటినగరం: మాదిగ మహా జన జిల్లా అధ్యక్షుడు జనార్దన్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు రాష్ట్ర మాదిగ మహాజన అధ్యక్షుడు సుధాకర్‌బాబు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భం గా జనార్దన్ మాట్లాడుతూ.. జిల్లాలోని మాదిగల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా స్థాయి పదవిని ఇచ్చి బాధ్యతను మరింత పెంచిన రాష్ట్ర మహాజన అధ్యక్షుడు సుధాకర్‌బాబుకు, రాయల సీమ మహాజన ఇన్‌చార్జి మునిరత్నం, తిరుమల నాథ్, ముత్యాలరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

కార్వేటినగరం: మాదిగలకు రాజకీయంగా ప్రాధా న్యత కల్పించాలని రాష్ట్ర మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు సుధాకర్‌బాబు అన్నారు. శుక్రవారం కార్వేటినగరం పరిధిలోని సుద్దగుంటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు మాలలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మాదిగలను రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నాయని దుయ్యబ ట్టారు. రాయలసీమ మాదిగ సంఘం ఇన్‌చార్జ్ మునిరత్నం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దళిత నియోజకవర్గాలు 29 ఉన్నాయని, వాటిలో తమకు కేవలం 8 మాత్రమే కేటాయించి 21 నియోజకవ ర్గాల్లో మాలలకే కెటాయించారని తెలిపారు. ఆ సం ఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్, తిరుమలనాథ్, ముత్యాలరావు, సుబ్బారావు, విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాదిగ మహాజన సంఘం అధ్యక్షుడు సుధాకర్‌బాబు

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

భాకరాపేట: ఆదర్శ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎర్రావారిపాళెం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బీటీ శ్రీదేవి తెలిపారు. తిరుపతి జిల్లా ఎర్రావారిపాళెం ఆదర్శ పాఠశా లలో 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకోవడా నికి జూన్ 11న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. విద్యా ర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అమ్మవారిని దర్శించుకున్న విశాఖ శారద పీఠాధిపతి



స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని శుక్రవారం విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తరా ధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి దర్శించుకు న్నారు. వారికి అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీ ర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అదే విధంగా సుప్రీం కోర్టు న్యాయమూ ర్తి జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి పాల్గొన్నారు.

వైభవంగా చిత్రాపౌర్ణమి ఉత్సవాలు



అమ్మవారిని ఊరేగింపుగా తెస్తున్న భక్తులు

నగరి: మున్సిపల్ పరిధిలోని ఆలయాల్లో శుక్రవారం చిత్రాపౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. పుదుపేట నాగాలమ్మ ఆలయానికి వినాయక ఆలయం నుంచి 108 పాలకుండలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి అభిషేకం చేశారు. ఆలయం వద్ద భక్తులు అంబలి, కుంభం సమర్పించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కర్పూర హార తులు ఇవ్వగా భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శివభక్తులు ఆలయంలో శివపురాణం పఠించారు. శివపురాణ పఠనం అనం తరం అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. రాత్రి భక్తులకు ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక ఓంశక్తి ఆలయం వద్ద చిత్రాపౌర్ణమిని పురస్క రించుకుని పాదచారులకు అంబలి, మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుం కుమార్చన చేశారు.



ప్రత్యేక అలంకరణలో వనూ్నరమ్మ

వనూ్నరమ్మ ఆలయంలో..

బుగ్గ అగ్రహారం గ్రామదేవత వనూ్నరమ్మ దేవాల యంలో చిత్రాపౌర్ణమి పూజలు వైభవంగా నిర్వహించారు. పర్యాటకశాఖ మంత్రి ఆర్కేరోజా సహకారంతో ఆలయాన్ని దేవదాయశాఖ ఆధీనం లోకి తీసుకుని ధూపదీప నైవేద్యాలు అందించే ఉత్తర్వులు అందాయి. దేవదాయశాఖ స్వాధీనం చేసుకున్న అనంతరం నిర్వహించే పూజలు కావడం తో చిత్రాపౌర్ణమి ప్రత్యేకతను సంతరించుకుంది. ఆలయంలో సామూహిక కుంకుమార్చన నిర్వహిం చారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు పురాణం నవీన్ శర్మ, వేదపండి తులు ప్రవీణ్, వందవాసి మహేష్ శర్మ, శ్రీనివాస కల్యాణ్, ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడికి పౌర్ణమి హారతులు



గీతా మందిరంలో పౌర్ణమి హారతులు

పుత్తూరు రూరల్: స్థానిక శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం లోని గీతా మందిరంలో ఉన్న శ్రీకృష్ణ పరమా త్మకు శుక్రవారం పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణ చేశారు. సాయంత్రం గీతా పారాయణం, భజ నలు నిర్వహించారు. అనంతరం మహిళలు శ్రీకృష్ణ భగవానుడికి పౌర్ణమి హారతులిచ్చారు. తదుపరి ''జోఅచ్యుతానంద జోజోముకుం దా.. లాలి పరమానంద రామ గోవిందా జో...జో'' అంటూ స్వామిని పవలింపజేశారు.